Wanted (1) Accountant with Tally Knowledge (2) Pharmacist, (3) Pharmacy Assistant. Cont: Jagan Ortho Care, AVA Road, Rajahmundry, ✆ 88852 97999.

Wanted Marketing Executives Freshers Male, Office Executives Freshers Female. Contact: 94406 20624, 63051 99989.

Wanted ITI Electricians to work at Kakinada. Vehicle and Android Phone must. Contact ✆ 90001 23600.

Wanted: 1.Technical Persons for Solar & Industrial RO Plant. Q.: B.Tech. EEE/ Mech., ITI, Exp.: atleast 2 Yrs. Sal.: 13K to 20K based on Exp. 2)Marketing Executives for Aquaculture. Q: MBA Exp.: atleast 2 Yrs. Exp. in Aquaculture Marketing. Good Communications skills. Sal: Min 15K & based on Exp. Age: 22 to 23 Yrs. Job location any where AP. Email: lokesh@geekayhatcheries.com. Ph.: 7093889906.

Wanted Experienced teachers to teach higher Classes for Maths Subject and Upper Primary Classes for English Full Time. Cont: ✆ 95028 34181, 77804 04431, Rjy.

Wanted M/F, Graduate having Aviation experience with MS Excel knowledge, fluency in English, Hindi (preferably Ex. Service man) to work at Reliance Gadimoga, Near Yanam. Cont: ✆ 97036 11666.

Wanted Electrical Engineers Qualified By ITI, Diploma or B.Tech Electrical Engineering Exp:0-10 Years, Place of Work East+ West Godavari Dist. Attractive Salary. Contact: 79950 50571 or Send Resume to gvsprojects.hrvij@gmail.com.

House Keeping Manager wanted to work in Hospital. Kakinada, Contact Cell: 70755 52865.

Wanted Mobile/ QR Code Users Data Collectors. Sal: 9K to 15K. No Calls. Only Whatsapp Your Name & Location to ✆ 73824 00366.

CASMOLIFE UNIVERSAL PVT. LTD
JOB OPPORTUNITY
Qly : INTER & DEGREE
Salary : 10,000 to 20,000
7 Days Free Training
Address: BIG - MART, AV Apparao Road, RJY.
9849581565, 9030703399

మా బ్యాంకింగ్ రిటైల్ Asst. లో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్- 20, టెలికాలర్స్- 30, ప్రాసెసింగ్ మేనేజర్స్- 20, బ్రాంచి మేనేజర్స్- 5, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ వ|| 23 సం||లోపు M/F కావలెను. జీతం: 20K-30K, భోజన, వసతి కలదు. ఫోన్ 8639843342.

హైదరాబాద్, ఓల్డ్‌ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు అనుభవం గల ఆయాలు, పురుషులు/ స్త్రీలు కావలెను. భోజన వసతి కలదు. ఫోన్: 9912389555, 9949316903.

హైదరాబాద్‌లో ఇంటి, వంటపని చేయుటకు 2-5 సం|| ల అనుభవం &వ.25-40 సం|| లోపు, ఏ బాదరాబందీలేని వంటమనిషి కావలెను. జీతం + వసతి + భో|| ఫ్రీ. Ph: 94917 98712.

స్టార్ హెల్త్ & అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
ఇండియాలో మొట్టమొదటి స్టాండ్ అలోన్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ
అడ్వైజర్స్ నియామకం
కనీస వయస్సు: 18 సం||లు & ఆపైన
విద్యార్హత: 10వ తరగతి & ఆపైన
- మీకు మీరే బాస్ - జీవిత కాలం మరియు వారసత్వ కమీషన్
- మీ పనివేళలు మీ చేతిలోనే - విదేశీయానం
- మీ సంపాదన మీ చేతుల్లోనే - సొసైటీలో గుర్తింపు

పార్ట్ టైం లేదా ఫుల్ టైం
గ్రాడ్యుయేట్లకు, వ్యాపారస్తులకు, టూర్స్ ట్రావెల్స్‌కు, గృహిణులకు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు, ప్రైవేట్ ఉద్యోగులకు, పోస్టల్, చిట్‌ఫండ్ ఏజెంట్స్‌కు, టీచర్స్‌కు, ఆర్‌ఎంపీ డాక్టర్స్, రిటైర్డ్ ఉద్యోగులు, నిరుద్యోగులకు మరియు చదువుకుంటున్న యువతీయువకులకు అద్భుత అవకాశం.
8096444488

రామకృష్ణ ఓల్డేజ్‌హోమ్ Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం||ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

రాజమండ్రిలో ప్రముఖ సర్జికల్ షాపునందు పనిచేయుటకు (పురుషులు) సేల్స్‌లో 2 సం||లు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qul: ఏదైనా డిగ్రీ, జీతం: 15k to 20k. ✆ 92466 42899.

సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లల్లో ముసలి వారికి సేవ చేయుటకు, ఇంటి/వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

RJY, ఇన్నీసుపేట, విష్ణు గ్రాండ్ లాడ్జి నందు పనిచేయుటకు మేనేజర్స్ (12 వేలు), రూమ్ బోయ్స్ (10 వేలు) కావలెను. 12 గం|| డ్యూటీ హిందీ, ఇంగ్లీషు తెలిసిన రిటైర్ అయిన వారికి ప్రాధాన్యత. సం: 63018 88843.

RJY, KKDలలో ప్రముఖ టాయ్స్ షోరూం నందు టాయ్స్ రిపేరు చేయుటకు ITI ఎలక్ట్రానిక్స్ గల టెక్నిషియన్స్ కావలెను. (పార్ట్/ ఫుల్ టైం). Cont: ✆ 91820 02048.

KKD, RJY ప్రముఖ టాయ్స్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్‌బాయ్స్, క్యాషియర్స్, మేనేజర్స్ (F) కావలెను. ✆ 70751 84555.

హైదరాబాద్‌లో ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మెకానికల్ ఇంజినీర్స్, పాలిటెక్నిక్, ITI చేసిన అభ్యర్థులు కావలెను. వసతి సదుపాయం కలదు. ✆ 94913 04689.

భువనగిరి ప్రాంతంలో Farm House లో పని చేయుటకు మరియు వ్యవసాయ పనులు, పశువుల పనులు చేయుటకు ముగ్గురు దంపతులు కావలెను. నూతనంగా నిర్మించిన Labour గదులు కలవు. సంప్రదించండి P. మోహన్‌రెడ్డి. Ph: 8008677330.

Wanted Restaurant Staff, సర్వీస్ స్టాఫ్-5, Captains-2, Kitchen Staff కావలెను. Kakinada, Contact Cell: 91362 66666.

WANTED
Need full time Accountant (Age below 35 yrs)
Tally Experience
Spoken English
Salary: 15K to 22K PM
THE BODHI SCHOOL
Lalitha Nagar, RJY
87122 88551

రొయ్యల ప్రాసెసింగ్ ప్లాంట్, పొన్నాడలో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. 1) ఆఫీస్ అసిస్టెంట్ (స్టోర్స్): కంప్యూటర్ పరిజ్ఞానం ఉండి MS Office, ERP/TCS ION సాఫ్ట్‌వేర్ వచ్చి ఉండవలెను. 2) ట్రాన్స్‌పోర్ట్ ఇంఛార్జ్. 3) సూపర్‌వైజర్. ఆసక్తి కలిగినవారు మీ బయోడేటాను వాట్సాప్/ మెయిల్ Ph: 89888 49994/ email: ganeshu303@gmail.com చేయగలరు, (ఫోన్ కాల్ చేయకండి).

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP మంచానున్న వృద్ధులు, పేషెంట్లను బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

తూ.గో. జిల్లా నిడదవోలు శంకరాపురంలోని మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో దివ్యాంగుల సేవ చేయడానికి హెల్పర్ జీతం: రూ. 12,000/-. వంట సహాయకులు జీతం: రూ. 12,000/- కావలెను. ఉచిత భోజన, వసతి కలదు. సంప్ర|| ✆ 94933 08199, 94409 42148.

ప్రముఖ సంస్థకు Rjy బ్రాంచ్‌లో Age 40 సం||లు పైబడి వర్క్ చేయుటకు బ్రాంచ్ మేనేజర్స్ (Rtd) కావలెను. గృహిణులు కూడా అర్హులు, (డిగ్రీ), (Rtd Emplyకి ప్రత్యేక ప్యాకేజీ కలదు). ✆ 98486 73474.

రాజమండ్రిలో ప్రముఖ యాడ్ ఏజన్సీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 25 సం||లలోపు వారు కావలెను. సంప్ర|| ✆ 94914 24433.

WANTED
శ్రీరామ్ చిట్స్ మరియు ఇన్సూరెన్స్‌లో పనిచేయుటకు
Executive Trainees కావలెను
(Future Branch Managers)
Qualification: MBA/ B.Tech.,
Age: Below 30 Years
Salary + Etc.: Rs.20,000/- + Incentives
Future:
After 3 to 6 Months Training become Branch Manager.
If you are Interested come along with Certificates to Below Address.
ఇంటర్వ్యూ తేదీ: 22-10-2024 మంగళవారం
10 AM to 2 PM
SHRIRAM CHITS PVT. LTD.
D.No.: 6-12-5/1, 2nd Floor, Opp: Kotipalli Bus Stand
Inniespeta, Rajahmundry, E.G.Dt.

నిడదవోలులో ప్రముఖ యాడ్ ఏజన్సీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు ఇంటర్/ డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 25 సం.లలోపు యువకులు కావలెను. సంప్ర|| ✆ 94914 24433.

Fresh Choice కంపెనీ విస్తరణలో భాగంగా ప్రతి పెద్ద పట్టణములో TSI / Van Salesman అపాయింట్ చెయ్యతలచేరు. Electrical Auto Driving వచ్చిన వారికి ప్రాధాన్యత కలదు. సంప్ర : 7738351695.

హోమ్ నర్సింగ్ కొరకు నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్, కేర్‌టేకర్స్ కావలెను. జీతం 15-25 వేలు, భోజనం + వసతి కల్పించబడును. వైజాగ్. ఫోన్ : 7386029595

హైదరాబాద్ కొంపల్లి సమీపంలో ఇంట్లోనే ఉండి వంటచేయుటకు అనుభవం కల 40 సం||లోపు స్త్రీ కావలెను. 20 వేలు జీతం+ భోజనం. 88016 38044, 99088 20474.

టీచర్స్ కావలెను. LKG to 10th English Medium. గౌతమ్ హైస్కూల్, తూరంగి, కాకినాడ-16. ✆ 89777 88815, 98664 40878.

రాజమండ్రి మరియు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు మెడికల్ రిప్స్ M/F కావలెను మరియు కంప్యూటర్ అనుభవంగల స్టాఫ్ కావలెను. మంచి జీతభత్యములు ఇవ్వబడును. ✆ 94949 15678, 96666 65352.

ఇంటి వద్ద ఉండి పెద్దవారికి సేవ మరియు ఇంటిపని/ వంటపని చేయుటకు వెంటనే స్త్రీలు/ పురుషులు కావలెను, భోజన వసతి కల్పించబడును. సెల్: 9014264844.

వాచ్‌మెన్ ఫ్యామిలీ & వంట మనుషులు (ఆడ) హాస్టల్‌లో ఉండి పనిచేయుటకు వెంటనే కావలెను. వసతి సదుపాయం కలదు. సంప్ర|| జయశ్రీ గార్డెన్స్, ఎ.వి.ఎ.రోడ్, రాజమండ్రి. సెల్: 94941 58858.

WANTED
Wanted Teaching faculty with Diploma or B.Tech. qualification in Mechanical and Electrical Engineering.
LAKSHMI Pvt. ITI
P.GANNAVARAM
Ph:93479 56999
laxmi.iti@gmail.com

రాజమండ్రిలో ప్రముఖ టెలికమ్ కంపెనీ నందు పనిచేయుటకు డేటా ఆపరేటర్స్ (Males) కావలెను. సంప్ర|| ✆ 99495 51170.

రాజమండ్రిలో ప్రముఖ లోన్స్ (DSA) కన్సల్టెన్సీ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కమీషన్ ఏజెంట్స్ కావలెను. ✆ 99493 73676.

అమలాపురం ఆఫీస్ నందు పనిచేయుటకు MS-Officeలో అనుభవం కల్గి Degree or Diploma చదివిన పురుష అభ్యర్థులు కావలెను. Cell: 99669 97010, 96523 25941.

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96402 58899, 96404 68899.

AA కెరీర్ కన్సల్టెన్సీ ఉద్యోగ అవకాశాలు. రాష్ట్రం & ఇతర ప్రదేశాలలో, M/F, Age 20+, స్కిల్ / Un Skill. Call: 8019520131, WhatsApp: 9492250607.

MORE CLASSIFIEDS ON PAGE No. 16

ఈనాడు సినిమా

సన్నీ దేవోల్.. జాట్


సన్నీ దేవోల్

బాలీవుడ్ స్టార్ సన్నీ దేవోల్ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కుతోంది. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రణదీప్ హుడా, సయామీ ఖేర్, రెజీనా తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి 'జాట్' అనే పేరును ఖరారు చేశారు. శనివారం సన్నీ దేవోల్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో సన్నీ పెద్ద ఫ్యానును చేత్తో పట్టుకుని యాక్షన్ కోణంలో ఆసక్తికరంగా కనిపించారు. ఈ సినిమాని లార్జర్ దేన్ లైఫ్ యాక్షన్ డ్రామాగా భారీ హంగులతో ముస్తాబు చేస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. దీని చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: రిషి పంజాబీ.


మున్నాభాయ్ 3 సన్నాహాలు

మరిన్ని విశేషాలు https://epaper.eenadu.net లో


కృతిశెట్టి


కీర్తి సురేశ్

కథానాయకుల నుంచి కొత్త కబురు వినిపించిందంటే చాలు.. ఆ తర్వాత సినీప్రియుల్లో మెదిలే తొలి ప్రశ్న 'మా హీరోతో జోడీ కట్టే సొగసరి ఎవరన్నది'. దీనికి చిత్ర బృందాల నుంచి స్పష్టత వచ్చే లోపే బోలెడన్ని పేర్లు ప్రచారంలోకి వచ్చి ప్రేక్షకుల్ని ఊరించే ప్రయత్నం చేస్తుంటాయి. ప్రస్తుతం ఇలాగే కొందరు హీరోల కొత్త చిత్రాలకు సంబంధించి పలువురు నాయికల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. అయితే ప్రచారంలోకి వచ్చిన జంటలన్నీ తెరపై మురిపించాలని నియమం లేదు.

ప్రచార ఊరింపేనా.. జంటగా మురిపించేనా!


కథానాయకుడు ఎన్టీఆర్ వరుస విజయాలతో జోరు మీదున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో 'వార్ 2'తో పాటు ప్రశాంత్‌నీల్ సినిమా ఒకటుంది. ఇప్పటికే లాంఛనంగా మొదలైన ఈ 'ఎన్టీఆర్‌నీల్' (వర్కింగ్ టైటిల్) చిత్రం వచ్చే నెల నుంచి రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. దీనికోసం తారక్ జనవరి నుంచి సెట్స్‌లో అడుగు పెట్టనున్నారు. అయితే ఇప్పటికే చిత్ర బృందం ఇందులో కథానాయిక ఎవరన్నది స్పష్టత ఇవ్వలేదు. ఈ ప్రాజెక్ట్ కోసం మొదట్లో రష్మిక పేరు వినిపించినప్పటికీ ఇప్పుడు రుక్మిణీ వసంత్‌ను పరిశీలనలో ఉంచినట్లు వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. 'దసరా' విజయం తర్వాత వీళ్ల కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. పాన్ ఇండియా స్థాయిలో ముస్తాబు కానున్న ఈ చిత్రం కోసం బాలీవుడ్ భామ శ్రద్ధా కపూర్‌ను సంప్రదించినట్లు తెలిసింది. యువ హీరో విశ్వక్ సేన్ ప్రస్తుతం చేతి నిండా చిత్రాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇప్పుడాయన చేయనున్న కొత్త సినిమాల్లో 'జాతిరత్నాలు' ఫేమ్ కేవీ అనుదీప్ చిత్రం ఒకటి ఉంది. ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్ త్వరలో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడిందులో నాయికగా కృతిశెట్టిని సంప్రదించినట్లు సమాచారం. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయని.. కృతి సానుకూలంగా స్పందించిందని తెలిసింది.


రుక్మిణి శ్రద్ధా కపూర్

కాంబో కుదిరిందా?

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్న ఈ సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. కానీ, దీని తర్వాత ఆయన చేయనున్న కొత్త చిత్రమేదన్నది ఇంకా తేలలేదు. అయితే త్వరలోనే దీనిపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. 'అర్జున్ సర్కార్'తో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన టి.ఎన్. సంతోష్.. ఇప్పుడు వెంకీతో ఓ సినిమా చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. కథానాయిక కీర్తి సురేశ్ ఇందులో కీలక పాత్ర పోషించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను నితిన్ సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ఠ్ మూవీస్ నిర్మించే అవకాశమున్నట్లు ప్రచారం సాగుతోంది.

బజరంగ్‌బలితో బాజీరావ్ సింగమ్


రణ్‌వీర్ సింగ్

ఇతిహాసాల్లో గొప్పగా భావించే రామాయణానికి పోలీస్ యాక్షన్ తోడైతే ఎలా ఉంటుందో చూపించడానికి వస్తోంది 'సింగమ్ అగైన్'. బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో రోహిత్ శెట్టి తెరకెక్కిస్తున్న చిత్రమిది. రణ్‌వీర్ సింగ్, టైగర్ ష్రాఫ్, అక్షయ్ కుమార్, కరీనా కపూర్, దీపికా పదుకొణె కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'సింగమ్' ఫ్రాంఛైజీలో రూపొందుతున్న ఈ చిత్రంలో మరోసారి బాజీరావ్ సింగమ్‌గా సందడి చేయనున్నారు అజయ్. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పోస్టర్లు సినిమాపై అంచనాల్ని పెంచాయి. తాజాగా ఇందులోని మొదటి పాటను విడుదల చేసింది చిత్రబృందం. 'జై బజరంగ్‌బలి..' అంటూ సాగుతున్న ఈ గీతంలో రాముడిలా అజయ్, హనుమాన్‌లా రణ్‌వీర్ పాత్రల్ని, వారి మధ్య ఉన్న అనుబంధాన్ని చూపించారు. హనుమాన్ చాలీసా నుంచి ప్రేరణ పొందిన ఈ ట్రాక్‌ను తమన్ కంపోజ్ చేశారు.


అజయ్

ప్రతినాయకుడిగా.. సహాయనటుడిగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నటుడు అజయ్. ఇప్పుడాయన ముఖ్య పాత్రలో నటించిన చిత్రం 'పొట్టేల్'. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాని సాహిత్ మోత్కూరి తెరకెక్కించారు. ఇది ఈ నెల 25న రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు అజయ్.

టిట్ల తర్వాత పటేల్ పాత్రతో ఆ మ్యాజిక్

★ "ఇది భిన్న కోణాలున్న కథ. పూర్తిగా 1980ల నాటి తెలంగాణ నేపథ్యంలో సాగుతుంది. ఓ చిన్న పాప చదువు కోసం చేసే పోరాటం ప్రధాన ఇతివృత్తంగా ఉంటుంది. అలాగే మూఢనమ్మకాలు.. వాటిని అడ్డుపెట్టుకుని బతికే మనుషులు.. మొండితనం.. గ్రామదేవతలు.. ఇలా చాలా కోణాల్ని ఈ కథలో స్పృశించారు దర్శకుడు సాహిత్.

★ "ఈ చిత్ర విషయంలో నాకు సవాల్‌గా అనిపించింది ఈ కథలోని సంస్కృతిని సహజంగా తెరపైకి తీసుకురావడమే. దీంట్లో నేను పటేల్‌గా ప్రతినాయక ఛాయలున్న పాత్రలో కనిపిస్తా. కొన్ని సన్నివేశాల్లో వీరత్వం కనిపిస్తా, తెలంగాణలో సిగం (దేవుడు పూనడం) అని ఉంటుంది. అది వచ్చినప్పుడు ఆ వ్యక్తుల మాటల్లో విధానం చాలా భిన్నంగా ఉంటుంది. ఈ పాత్ర చేసేటప్పుడు దాని మీద కొంత హోంవర్క్ చేశా. నేను చేసిన సినిమాల్లో 'విక్రమార్కుడు'లోని టిట్ల పాత్ర నాకెంతో పేరు తెచ్చి పెట్టింది. ఆ తర్వాత అలాంటి పాత్రలు కొన్ని ప్రయత్నించినా ఆ మ్యాజిక్ మళ్లీ కుదర్లేదు. కానీ, ఈ సినిమా ఆ లోటు తీరుస్తుందనిపిస్తోంది. నటుడిగా నాకెంతో ఆనందాన్నిచ్చిన పాత్రిది".

★ "ఈ చిత్రసీమలో 25 ఏళ్లుగా నటుడిగా ఉండగలగడం మామూలు విషయం కాదు. ఇన్నేళ్లు ఇక్కడ నిలకడగా కొనసాగడమే నా వరకు పెద్ద గిఫ్ట్. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా 250 సినిమాలు చేసే పరిస్థితి ఇప్పుడు లేదు. ఈ ఏడాది నాకు 'దేవర', 'మత్తువదలరా 2' లాంటి రెండు పెద్ద విజయాలు దక్కాయి. ఇటీవలే నేను 'సింగం అగైన్' చేశాను. 'పుష్ప 2', 'గరుడన్' తెలుగు రీమేక్ తదితర చిత్రాలు చేస్తున్నా".

బతుకే నటన

శివకుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న ప్రధాన పాత్రల్లో రిషికేశ్వర్ యోగి తెరకెక్కించిన చిత్రం 'నరుడి బ్రతుకు నటన'. టీజీ విశ్వప్రసాద్, సుకుమార్ బోరెడ్డి, సింధు రెడ్డి నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 25న రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విడుదల ముందస్తు వేడుకను నిర్వహించారు. హీరో సుధీర్‌బాబు, దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య తదితరులు అతిథులుగా హాజరయ్యారు. "ఈ సినిమాని అందరూ చూసి, ఆశీర్వదించాలని కోరుకుంటున్నా" అన్నారు దర్శకుడు రిషికేశ్వర్.


సింధు, సుధీర్‌బాబు, విశ్వప్రసాద్, రిషికేశ్వర్, శివ

సైన్స్‌కు అతీంద్రియ శక్తులు కలిస్తే.. శంబాల


ఆది సాయికుమార్

ఆది సాయికుమార్ తన రాబోయే సినిమా కోసం సైంటిస్ట్ అవతారమెత్తారు. తాజాగా ఆయన ప్రధాన పాత్రలో 'శంబాల' అనే చిత్రంలో నటిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో యుగంధర్ ముని దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆనంది కథానాయిక. శనివారం ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు.. ఓ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. "అతీంద్రియ శక్తులకు సైన్స్ కలిస్తే.. ఆ నిజం కల్పితాల కంటే భయంకరంగా ఉంటుంది" అని వ్యాఖ్యల్ని జోడించింది. దీన్ని షైనింగ్ పిక్చర్స్ పతాకంపై రాజశేఖర్, మహిధర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఓ యువకుడి జీవితం స్ఫూర్తితో!

రాకింగ్ రాకేశ్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. స్వయంగా నిర్మించిన చిత్రం 'కేశవ చంద్ర రమావత్' (కేసీఆర్). గరుడవేగ అంజి తెరకెక్కించారు. అనన్య కృష్ణన్ కథానాయిక. ఈ సినిమా నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. నటి అనసూయ, దర్శకుడు సాయి రాజేశ్ అతిథులుగా హాజరయ్యారు. హీరో రాకింగ్ రాకేశ్ మాట్లాడుతూ.. "బంజారా వర్గానికి చెందిన ఓ యువకుడి నిజ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ సినిమాని తెరకెక్కించాం" అన్నారు దర్శకుడు అంజి.


అనన్య, రాకేశ్

పురుషోత్తపట్నంలో ఎకో కాటేజీలు

సీతానగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని గోదావరి ఎడమ గట్టున ఉన్న పురుషోత్తపట్నంలోని 7.5 ఎకరాల భూమిలో పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఎకో కాటేజీల నిర్మాణం చేపడతామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం-అల్లూరి జిల్లా నేలకోట ప్రాంతాన్ని శనివారం పర్యాటకశాఖ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు సందర్శకులతో పాటు పాపికొండల విహారయాత్రకు వెళ్లే పర్యాటకులు ఎక్కువగా సందర్శించే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా పర్యాటకశాఖ అధికారి పోతిన వెంకటాచలం మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో సుమారుగా రూ.3 కోట్ల నిధులతో వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు పూర్తిచేశామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అనపర్తిలో జన్మభూమి హాల్టుకు ఎమ్మెల్యే, ఎంపీ ప్రయత్నం

అనపర్తి గ్రామీణం: అనపర్తిలో జన్మభూమి రైలు హాల్టు కోసం రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి వస్తున్నాయి. ఇటీవల సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం ఎంపీలతో జరిపిన సమావేశంలో అనపర్తిలో జన్మభూమి రైలుకు హాల్టు ఇవ్వాలని ఎంపీ పురందేశ్వరి కోరారు. సూపర్ ఫాస్ట్ రైలు కావడంతో రైల్వే బోర్డు నుంచి అనుమతి రావాల్సి ఉందని లిఖిత పూర్వకంగా రైల్వే జీఎం సమాధానం ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీ పురందేశ్వరి దిల్లీలో రైల్వే బోర్డు ఛైర్మన్‌ను కలిసి ఈ విషయంపై మాట్లాడనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు.


పల్లకిలో నూతన జంట ఊరేగింపు

అయిదు రోజుల పెళ్లి.. అలరించెనండి

అలనాటి సంప్రదాయాన్ని గుర్తుచేస్తూ పెరవలి మండలం తీపర్రుకు చెందిన కోడూరి కామేశ్వరరావు తన కుమార్తె హిమకు.. పామర్రుకు చెందిన బాలుతో నిర్వహిస్తున్న వివాహ ఘట్టం ఆకట్టుకుంటోంది. అయిదు రోజుల పాటు ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. మొదటిరోజు స్నాతకం, వివాహం, ప్రధాన హోమాలు, రెండో రోజు ఉదయం, సాయంత్రం హోమాలు, మూడో రోజు హోమాలు, సదస్యం జరిగాయి. నాలుగో రోజైన శనివారం కూష్మాండ హోమాలు, వసంతోత్సవం, పల్లకీలో ఊరేగింపు నిర్వహించారు. అయిదో రోజు శేషహోమాలు ఉంటాయి. మూడు తరాల కిందట తమ ముత్తాత కామేశ్వరరావుకు అయిదు రోజుల వివాహం చేశారని, తన కుమార్తెకు ఆ విధంగా చేయాలనే భావించినట్లు కామేశ్వరరావు తెలిపారు.

- న్యూస్‌టుడే, పెరవలి

ఆర్టీసీలో కారుణ్య నియామకాలు

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీలో కారుణ్య నియామకాల ప్రక్రియ ప్రారంభమైంది. శనివారం ఉమ్మడి జిల్లా పరిధిలోని మొత్తం 30 మంది అభ్యర్థులకు రాజమహేంద్రవరం ఆర్టీసీ ట్రైనింగ్ కళాశాల వద్ద సర్టిఫికెట్ల పరిశీలన జరిగింది. విజయనగరం జోనల్ కార్యాలయం నుంచి డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ సుధాబిందు, కాకినాడ డీపీటీవో శ్రీనివాసరావు, కోనసీమ జిల్లా ఆర్టీసీ పర్సనల్ ఆఫీసర్(పీవో) కె.రవి ఈ ప్రక్రియ నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా నుంచి ఎనిమిది మంది, కాకినాడ జిల్లా నుంచి 13 మంది, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి తొమ్మిది మంది అభ్యర్థులు హాజరయ్యారు. కారుణ్య నియామకాల కింద కండక్టర్, డ్రైవర్, అసిస్టెంట్ మెకానిక్ పోస్టుల భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.


ధ్రువపత్రాల పరిశీలనకు ట్రైనింగ్ కళాశాల వద్ద అభ్యర్థులు

21న ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి ఎంపికలు

మసీదు సెంటర్ (కాకినాడ): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి ఎంపికలు ఈనెల 21న కాకినాడ డీఎస్‌ఏలో జరుగుతాయని జిల్లా అండర్-14, 17 కార్యదర్శి లంకా జార్జి అన్నారు. టెన్నిస్, సైక్లింగ్ తదితర క్రీడల్లో అండర్- 14, 17 విభాగాల్లో బాలబాలికలకు ఎంపిక పోటీలు వేర్వేరుగా ఉంటాయన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారంగేటు ధర రూ. 5.10 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

పిడుగుపాటుతో 8 మంది కూలీలకు గాయాలు


బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, తదితరులు

చాగల్లు: కొవ్వూరు మండలంలో శనివారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పెనకనమెట్టలో పిడుగుపాటుకు సమీపంలో ఉన్న ఎనిమిది మంది వ్యవసాయ కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన సీహెచ్.కౌసల్య, శిరా ఉత్తమ్మ, కె.సుజాత, కె.లక్ష్మి, బి.నాగమణి, పి.గన్నెమ్మ, కె.రాణి, కె.నారాయణమ్మ ఉదయం పొలం పనులకు వెళ్లారు. మధ్యాహ్నం భోజనం చేసి చెట్టు నీడన సేద తీరుతుండగా భారీ వర్షం మొదలైంది. సమీపంలో రెండు తాటిచెట్లపై భీకర శబ్దంతో పిడుగు పడడంతో తామంతా విద్యుదాఘాతానికి గురయ్యామన్నారు. లక్ష్మి మెడపై గాయం కాగా మిగిలిన వారికి కాళ్లు పట్టు కోల్పోయాయని, పలువురికి శరీరంపై గాయాలయ్యాయన్నారు. స్థానికులు వారిని ఆటోల్లో కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబాలకు చెందిన వారంతా ప్రకృతి ప్రకోపానికి గురవ్వడంతో ఆందోళన చెందుతున్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	11,500
పాతకాయ: గండేరా	17,500
గటగట	15,500
కొత్తకాయ: గండేరా	16,500
గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	13,000-13,500
కొత్త (పచ్చి) కాయ	12,500-13,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	3,750
కిలో	260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	152-00
డ్రెస్డ్	220-00
స్కిన్‌లెస్	251-00

రాజమహేంద్రవరం

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లలో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమోటా-40/38, వంకాయలు (నలుపు-32/గులాబీ-40/తెలుపు-38/దొమ్మేరు-48), బెండ-30, కాకర-30, బీర(పందిరి-34/పొట్టి-30), దొండ-20, క్యారెట్-44/మట్టిగరం-40, బీట్‌రూట్-40, గోరుచిక్కుడు-30, దోస-34, అనపకాయ-28/30, చిక్కుడు-90/దేశవాళీ-100, పచ్చిమిర్చి-35, బంగాళదుంపలు-34, ఉల్లిపాయలు(పాతవి-50/కొత్తవి-32).



సినిమాలు

దానవాయిపేట: శ్యామల: వేట్టయన్, ఊర్వశి: సత్యం సుందరం, సూర్యప్యాలెస్: ఇద్దరు, రాజా: మార్టిన్, కుమారి, అప్సర: దేవర, అశోక్: విశ్వం, స్వామి: స్వాగ్, అనుశ్రీ: జనక అయితే గనక, సూర్యమహల్: జీబ్రా, శివజ్యోతి: మార్టిన్, రంభ: రాధే కృష్ణ, మానస: సూపర్ హీరో(రెండేసి ఆటలు), మేనక: కల్లు కాంపౌండ్, మార్టిన్(రెండేసి ఆటలు), వీఎస్ మహల్: వేట్టయన్, విశ్వం(రెండేసి ఆటలు).

అతివల మదినిండా అట్లతద్ది పండగ


వాయినం అందిస్తూ.. ఆశీస్సులు అందుకుంటున్న మహిళ

బొట్టు పెడుతూ..


గౌరమ్మకు పూజలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, వీవీ రోడ్డు : అట్లతదియ సందర్భంగా గోదావరి తీరంలో శనివారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఉదయం నుంచి ఉపవాసం చేసిన వనితలు సాయంత్రం ఘాట్‌కు చేరుకుని పూజలు చేశారు. పసుపుతో గణపతి, మట్టితో గౌరీదేవిని రూపొందించి దీపాలు వెలిగించారు. వరికంకులకు పూజలు నిర్వహించారు. గౌరమ్మ.. దీవించమ్మా అంటూ ముత్తయిదువులకు పసుపు, కుంకుమ, తాంబూలాలు అందించి ఆశీస్సులు అందుకున్నారు.


నది చెంత ఆధ్యాత్మిక సంబరంలో...


పుష్కరఘాట్‌లో మహిళల సందడి

అంగన్‌వాడీ కేంద్రాల్లో శతశాతం హాజరుండాలి

వి.ఎల్.పురం: చిన్నారుల్లో పోషకాహార లోపం, రక్తహీనతను అధిగమించేలా న్యూట్రికిచెన్ గార్డెన్ ఏర్పాటుకు పోషణ్ వాటిక కాంపోనెంట్ కింద కేంద్ర ప్రభుత్వం ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి రూ.10 వేల చొప్పున అందిస్తోందని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. రాజమహేంద్రవరం నగరం, గ్రామీణ పరిధిలో పలు అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ శనివారం సందర్శించారు. చిన్నారుల హాజరు నూరుశాతం ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో కేంద్రాల వద్ద ఆరు రకాల ఆకుకూరలు, కూరగాయల మొక్కలు, ఐదు నుంచి ఆరు ఔషధ, పండ్ల మొక్కలు పెంచాల్సి ఉంటుందన్నారు. స్థలం లేని కేంద్రాల్లో కుండీల్లో, కంటైనర్లలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ అధికారి విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చిన్నారి

దేవరపల్లి వెంకన్నను దర్శించుకున్న ఎస్పీ దంపతులు

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లిలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని జిల్లా ఎస్పీ నరసింహకిశోర్, లావణ్య దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంతో వారికి స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.


ఎస్పీ దంపతులకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న కమిటీ సభ్యులు

గోడపై బొమ్మ.. భలే ఉందమ్మ!

త్రీడీ వాల్‌పేపర్లతో ఇళ్లకు కొత్త అందాలు

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్

ఇంటిని చూసి.. ఇంటీరియర్ చూడు అన్నది సరికొత్త మాట. రూ.లక్షలు పెట్టి నిర్మించే కలల సౌధంలో అదే స్థాయిలో ఇంటీరియర్‌కు ఖర్చు పెడుతున్నారు గృహప్రియులు. ఒకప్పుడు బోసిగా కనిపించే గోడలకు వాల్‌పేపర్లతో అదిరిపోయే అందాలు తీసుకొస్తున్నారు. కొత్త భవనాలకే కాదండోయ్.. పాత ఇళ్లకూ ఈ సొగసులు అద్దుతున్నారు.


కొత్తగా అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీ, ఆధునాతన సౌకర్యాలతో ఇంటి బయటే కాదు.. లోపల కూడా అందంగా తీర్చిదిద్దుకుంటున్నారు నగరవాసులు. ఆకాశంలో విహరిస్తున్నట్లు.. ప్రకృతిలో మమేకమై.. ఎత్తైన జలపాతాలు ఇంట్లోనే పారేలా.. పూలతోటల మధ్య తిరుగుతున్నట్లు.. ఇలా త్రీడీ చిత్రాలతో అబ్బురపరిచేలా గోడలకు కొత్త అందాలు అద్దుతున్నారు. ఇంట్లో అడుగు పెట్టగానే బుద్ధుడి విగ్రహంతో శాంతి విరాజిల్లుతున్నట్లు.. పూజా గదిలోకి వెళితే దేవతల చిత్రాలు.. ఇలా పలు రకాల వాల్‌పేపర్లు అందుబాటులో వచ్చాయి.


వాల్‌పేపర్లు అతికిస్తూ

నచ్చిన చిత్రాలతో...

గతంలో వాల్‌పేపర్లు అంటే నిర్వాహకుల దగ్గర ఉన్న డిజైన్‌నే వాడుకునే పరిస్థితి. కొత్త టెక్నాలజీతో మన కుటుంబ సభ్యుల చిత్రాలూ గోడలపై చేరుతున్నాయి. చిరునవ్వులు చిందిస్తున్న పిల్లల చిత్రాలతో వాల్‌పేపర్లు తయారుచేస్తున్నారు. ప్రింటింగ్‌లో ఉన్న చిత్రాలు ఇస్తే వాటినే వాల్‌పేపర్లుగా రూపొందిస్తామని తయారీదారులు చెబుతున్నారు. వీటిని కస్టమైజ్ వాల్‌పేపర్లు అంటారు.

✦ ఒక గోడకు ఈ వాల్‌పేపరు అంటించినపుడు మధ్యలో కిటికీ వంటివి వచ్చినప్పుడు విండో బ్లైండ్స్ ద్వారా అక్కడ కూడా మనం ఇచ్చే చిత్రాలు వచ్చేలా చేయవచ్చని చెబుతున్నారు నగరంలోని ఈ రంగంలో అనుభవం ఉన్న నిర్వాహకుడు సాయికుమార్.


త్రీడీ వాల్ పేపరు


గోడపై బుద్ధుడి ప్రశాంత రూపం


పిల్లలు మెచ్చేలా..

ధర ఇలా..

మార్కెట్లో లభ్యమయ్యే ఒక వాల్‌పేపర్ రోల్ 50 అడుగులు ఉంటుంది. ఒక గోడ సుమారు 100 అడుగులుంటే రెండు రోల్స్ తీసుకోవాల్సి ఉంటుంది. వీటి ధర రూ.2,500 ప్రారంభమై రూ.5 వేల వరకు ఉంటోంది. ఇలా రూ.5 వేలతో ఓ గోడను అందంగా తయారు చేయవచ్చు. అదే కస్టమైజ్ వాల్‌పేపర్లో ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న త్రీడీ బుద్ధ, టామ్ అండ్ జెర్రీ, రాధాకృష్ణ వంటి వాల్‌పేపర్లు అడుగు లెక్కన విక్రయిస్తున్నారు. వీటి ధర రూ.110 నుంచి రూ.250 వరకు ఉంటోంది. 100 అడుగుల గోడకు త్రీడీ వాల్‌పేపర్ వేయిస్తే రూ.11 వేల వరకు ఖర్చు అవుతుంది.

ఈ జాగ్రత్తలు తీసుకుంటే మన్నిక

ఈ వాల్‌పేపర్ల మన్నిక ఆయిల్ పెయింట్ నుంచి ఏడేళ్ల వరకు ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. గోడకు ప్లాస్టరింగ్ చేసి, పుట్టి పెట్టిన తర్వాతే ఈ పేపర్లను అతికిస్తే మన్నిక ఎక్కువ కాలం ఉంటుంది. ప్లాస్టరింగ్ చేయని గోడలకు అతికిస్తే రెండేళ్లకే పాడవ్వటం, వాల్‌పేపరు ఊడిపోవటం, గీతలు పడిపోవటం, ఎవరైనా చిన్నపిల్లలు గోడలపై రాసినప్పుడు కన్నాలు పడిపోవటం వంటివి జరుగుతాయని చెబుతున్నారు.

సహకార ఉద్యోగుల సమస్యలపై 21న ధర్నా

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): దశాబ్దకాలంగా సహకార సంఘాల్లోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా యూనిట్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వి.వి.సత్యనారాయణ ఒక ప్రకటన విడుదల చేశారు. సహకార ఉద్యోగుల జీతభత్యాల నిర్ణయంలో 2019లో అప్పటి తెదేపా ప్రభుత్వం జీవో నంబరు 36 జారీ చేసిందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం దానిని సవరించి జీవో 90 విడుదల చేసిందే తప్ప అమలు చేయలేదన్నారు. 2019 నుంచి ఉద్యోగంలో చేరిన వారిని తొలగించాలని ఇప్పుడు డీసీసీబీ డీఎల్ఈసీ నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ, సహకార సంఘాల ఉద్యోగులంతా ఈ నెల 21న కాకినాడ డీసీసీబీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించేందుకు యూనియన్ ఉమ్మడి జిల్లా నాయకత్వం తీర్మానించినట్లు తెలిపారు. జీవో 36, 90ల ప్రకారం వేతనాలు తక్షణ బెనిఫిట్లు అమలు చేయాలని, ఏప్రిల్ 2019 నాటి వేతన సవరణ అమలు చేయాలని, సహకార సంఘాల్లో ఖాళీలను తక్షణం భర్తీ చేయాలని, 2019 మార్చి 1 తర్వాత నుంచి సహకార సంఘాల్లో పనిచేస్తున్న సిబ్బందిని క్రమబద్ధీకరించాలని డిమాండ్లతో ఆందోళనకు దిగుతున్నట్లు ఆయన తెలిపారు.

టెట్‌కు 706 మంది హాజరు

శ్యామలాసెంటర్: రాజమహేంద్రవరంలోని లాలాచెరువు అయాన్ డిజిటల్ కేంద్రంలో శనివారం ఉదయం జరిగిన టెట్ 540 మందికి గాను 490 మంది, మధ్యాహ్నం పరీక్షకు 240 మందికి గాను 216 మంది హాజరయ్యారని డీఈఓ కె.వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అవినీతి నిర్మూలనకు అడుగేశారు..

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బ్యాంకు రీజనల్ హెడ్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ అవినీతి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేసేలా అవగాహన కల్పించేందుకు విజిథాన్ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అవినీతి నిర్మూలనకు అంతా కృషి చేస్తామని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు డిప్యూటీ రీజనల్ హెడ్ ప్రసన్నరాజు, రీజనల్ విజిలెన్స్ అధికారి నరేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు

ఆటంకం లేకుండా నీటి సరఫరా


మోటారు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

టి.నగర్, న్యూస్‌టుడే: వరదల సమయంలో కూడా ఆటంకం లేకుండా నీటి సరఫరా చేసేలా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం గోదావరి గట్టున ఉన్న హెడ్ వాటర్ వర్క్స్‌లో హెవీ మోటారు ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరదల సమయంలో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. తాజాగా సామర్థ్యం కలిగిన మోటార్లు ఏర్పాటు చేయడం ద్వారా వరదల సమయంలో నీటి సేకరణకు ఆటంకం ఏర్పడే అవకాశం లేదన్నారు. కూటమి అధికారం చేపట్టగానే నగరంలో సమస్యలపై దృష్టి సారించామన్నారు.

సోము వీర్రాజుకు క్రియాశీల సభ్యత్వం

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఒకటో డివిజన్‌లోని 101 పోలింగ్‌లో వందకు పైగా సాధారణ సభ్యత్వాలు పూర్తి చేసిన సందర్భంగా భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజుకు జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు శనివారం క్రియాశీల సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో లక్ష సభ్యత్వాలు పైబడి నమోదు చేశారని, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేసి మరిన్ని నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బండి సత్యప్రసాద్, బేతిరెడ్డి ఆదిత్య, కాలెపు సత్యసాయి రామ్, కంది కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


వీర్రాజుకు సభ్యత్వం అందజేస్తున్న బొమ్ముల దత్తు

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

టి.నగర్, న్యూస్‌టుడే: నగరంలో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. నాగుల చెరువు బజార్ రోడ్డు, ఇన్నీసుపేట ప్రాంతాల్లో శనివారం ఆక్రమణలను తొలగించారు. రహదారులు, కాలువల విస్తరణలో భాగంగా అనధికార నిర్మాణాలను గుర్తించి యంత్రాంగం కూల్చి వేస్తోంది. రోడ్డుపై వ్యాపారాలు, కాలువలపై నిర్మాణాలను జేసీబీ సాయంతో తొలగించేస్తున్నారు. రోడ్ల విస్తరణకు నగరవాసులు సహకరించాలని ప్రణాళికా విభాగం అధికారులు కోరారు.

దేవాదాయశాఖ ఈవోలతో సమావేశం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా ఆలయాల భూముల లీజు, ఆక్రమిత భూములకు సంబంధించిన అంశాలపై జిల్లా దేవాదాయశాఖ అధికారి కె.నాగేశ్వరరావు శనివారం సమావేశం నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కార్తిక మాసంలో జిల్లాలో ప్రధాన ఆలయాల్లో చేయాల్సిన ఏర్పాట్లపైనా చర్చించారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్లు, ఈవోలు పాల్గొన్నారు.

కర్రి రామారెడ్డికి సత్కారం

శ్యామలా సెంటర్: మానసిక వైద్యుడు కర్రి రామారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గోదారోళ్ల కితకితలు గ్రూపు సభ్యులు శనివారం రామారెడ్డిని ఆయన స్వగృహంలో సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు పరస జగన్నాథరావు మాట్లాడుతూ ఇప్పటివరకు 42 డిగ్రీలు చేసిన రామారెడ్డి భవిష్యత్‌లో మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య : శానిటోరియం నుంచి కాతేరు వెళ్లే రోడ్డులో కాలువలు నిర్మాణం జరగలేదు. మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వానంగా ఉంది. – శ్రీకాంత్

సమాధానం: పరిశీలించి, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. – పాండురంగారావు, మున్సిపల్ ఎస్ఈ

సమస్య: లలితానగర్‌లో కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. – ప్రసన్న

సమస్య: కంబాలపేట రామాలయం ముందు వీధిలో కాలువలను శుభ్రం చేయడం లేదు. – లక్ష్మి

సమాధానం: సిబ్బందిని పంపించి పరిస్థితి చక్కదిద్దుతాం. – వినూత్న, ఎంహెచ్ఓ – న్యూస్‌టుడే, టి.నగర్

83282 39927, 80089 02897

ప్రకటన

నా క్లయింట్ అయిన ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, రాజమండ్రి వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, తెలంగాణ రాష్ట్రం, కె.వి.రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ కాపురస్తులు సరిపెల్ల లక్ష్మి లిల్లియస్, నీతిపూడి దేవానంద్ మరియు నీతిపూడి దయానంద్ గార్లు నా క్లయింట్ దగ్గరకు వచ్చి వార్ల ఆస్తి అనగా రాజమండ్రి, కోకా భాస్కరమ్మ నగర్‌లోని సర్వే నెంబర్ 217 మరియు 218లోని ప్లాట్ నెం. 89 దాఖలా చ.గ.416.12లలో ఇల్లు కట్టుకొనుటకు ఋణము కోరుతూ అదిలో సదరు ఆస్తి వార్ల తండ్రిగారు అయిన నీతిపూడి నారాయణమూర్తి గారిదని వారు ది.15-6-1974న వ్రాయబడి డాక్యుమెంట్ నెం.2555/1974గా రాజమండ్రి రిజిస్ట్రార్ ఆఫీస్‌లో నమోదు అయిన దస్తావేజు ద్వారా హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంటనగర కాపురస్తులు కోకా అలగసింగరిరావు, కోకా రాధాకృష్ణమూర్తి, కోకా రమేష్‌కుమార్, కోకా శేషగిరిరావు, కోకా సావిత్రిగార్ల ద్వారా క్రయము పొందినారని, దర్మిలా వారు ది.4-2-2011న మరణించారని తెలియజేస్తూ, వారి తండ్రిగారికి ఆస్తి అమ్మిన కోకా రాధాకృష్ణమూర్తి, కోకా శేషగిరిరావు మరియు కోకా సావిత్రి గార్ల చేత వ్రాయబడిన జనరల్ పవర్ అనగా సికింద్రాబాద్ రిజిస్ట్రీ ఆఫీసులో 127/1971 ద్వారా కోకా అలగసింగరిరావు పేర వ్రాయబడిన జనరల్ పవర్ మరియు కోకా రమేష్‌కుమార్ గారిచే విజయవాడ రిజిస్ట్రీ ఆఫీసులో 121/1971 ద్వారా కోకా అలగసింగరిరావు పేర వ్రాయబడిన జనరల్ పవర్లు మరియు వారి తల్లి గారి మరణ సర్టిఫికేట్ వారి దగ్గర పోయాయని తెలియజేసినారు. అందువలన ఈ విషయములో ఎవరికైనా అభ్యంతరములు ఉన్ననూ, ఎవరికైనా పై ఆస్తిపై హక్కు ఉన్ననూ, ఈ ప్రకటన వెలువడిన ఒక 7 రోజుల లోగా, పై బ్యాంక్ వారికి కానీ, ఈ క్రింది పేర్కొన్న లాయర్ గార్కి గానీ వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియచేయవలెను. లేనిచో ఎవరికీ ఎటువంటి అభ్యంతరములూ లేవని, సరిపెల్ల లక్ష్మి లిల్లియస్, నీతిపూడి దేవానంద్ మరియు నీతిపూడి దయానంద్ గార్లకి నా క్లయింట్ బ్యాంక్ వారిచే ఋణము మంజూరు చేయబడును. దర్మిలా వచ్చిన అభ్యంతరములు నా క్లయింట్‌ను బైండు చేయవని తెలియజేయడమైనది.

రాజమండ్రి. 19-10-2024.

పి.సూర్యనారాయణమూర్తి
బ్యాంక్ తరపు లాయర్
సెల్: 988 566 5808

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



రాజమహేంద్రవరం నేరవార్తలు: పుష్కర్‌ఘాట్ వద్ద గోదావరి నదిలో సుమారు 55 ఏళ్ల వ్యక్తి మృతదేహం ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న మూడో పట్టణ పోలీసులు మృతదేహాన్ని వెలికి తీయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ వెంకటేశ్వరరావు తెలిపారు.

సారా విక్రయిస్తున్న ఒకరి అరెస్టు

ఆల్కట్‌తోట ప్రాంతానికి చెందిన ఎన్.రాజయ్య సారా విక్రయిస్తుండగా రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద ఉన్న 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆటో ఢీకొని గాయాలు

చౌడేశ్వరినగర్ ప్రాంతానికి చెందిన ఎన్.రామచంద్రరావు శనివారం లాలాచెరువు కూడలి వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఓ ఆటో ఢీకొంది. ఆ ప్రమాదంలో అతడికి గాయాలు కావడంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి వర్గాలు బొమ్మూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

సమానత్వమే బౌద్ధ ధర్మం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: సమానత్వమే బౌద్ధ మత ధర్మమని పూజ్య భంతే అనాలియో పేర్కొన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం నిర్వహించిన కఠిన చీవర దాన వేడుకలో అనాలియో హాజరై దమ్మ ప్రవచనం చేశారు. బౌద్ధం మనిషి కేంద్రంగా నిర్మితమైందన్నారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా కలిసి జీవించడమే లక్ష్యంగా ఉండాలన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ బౌద్ధ ధర్మం ఆచరణీయమన్నారు. నగరంలో బుద్ధుని అతి పెద్ద విగ్రహం ఏర్పాటు, ప్రార్థనా స్థలంగా బుద్ధ విహార్ నిర్మాణానికి స్థలం కేటాయించడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. బుద్ధిస్ట్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ సుబ్బారావు చీవర దానం ప్రాముఖ్యత వివరించారు. బుద్ధిస్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు నయనాల కృష్ణారావు, కార్యనిర్వాహక సభ్యుడు మర్రి బాబ్జీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఇది కాలువే.. నమ్మండి!



నగరంలోని 20వ డివిజన్ జోడు గుళ్ల రోడ్డులో ఉన్న ప్రధాన మురుగు కాలువ పరిస్థితి ఇది. కాలువ గట్టు పూర్తిగా ఛిద్రమై అస్తవ్యస్తంగా ఉంది. స్థానికంగా ప్రధాన హోటళ్ల వ్యర్థాలతో ఈ కాలువ దుర్గంధభరితంగా మారింది. సంబంధిత అధికారులు పరిస్థితి పరిశీలించి, సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దానవాయిపేట

సమస్యల పరిష్కారానికి వినతి

టి.నగర్, న్యూస్‌టుడే: కుమ్మర శాలివాహన సామాజిక వర్గీయుల సమస్యలు పరిష్కరించాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్‌ను సంఘ ప్రతినిధులు శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రచార కమిటీ ఛైర్మన్ దాలిపర్తి వేమన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో ఏ విధమైన రాయితీ రుణాలు అందించలేదన్నారు. కులవృత్తిదారులకు ప్రోత్సాహం ఇవ్వలేదన్నారు. ఆదరణ-విశ్వకర్మ పథకం ద్వారా కుట్టుమిషన్లు, ఇతర పరికరాలు అందించాలని కోరారు.

బకాయిదారు ఇంటి ఎదుట బ్యాంకు అధికారుల నిరసన

దానవాయిపేట: బ్యాంకు రుణం తీసుకుని, సకాలంలో చెల్లించని ఓ వ్యక్తి ఇంటి ఎదుట బ్యాంక్ ఆఫ్ బరోడా, రాజమహేంద్రవరం ప్రాంతీయ శాఖ అధికారులు శనివారం నిరసన తెలిపారు. నగరానికి చెందిన యు.బసవన్న చౌదరి తమ బ్యాంకులో తీసుకున్న రుణం త్వరగా చెల్లించాలని ఆయన ఇంటి ఎదుట నిరసన తెలిపారు.



రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లలో)

దేవీచౌక్: టమాట-40/38, వంకాయలు (నలుపు-32/గులాబీ-40/తెలుపు-38/దొండ్ల-48), బెండ-30, కాకర-30, బీర(పందిరి-34/పాదుబీర-30), దొండ-20, క్యారెట్-44/ముల్లంగి-40, బీట్‌రూట్-40, గోరుచిక్కుడు-30, దోస-34, అరటికాయ-28/30, చిక్కుడు-90/దేశవాళీ-100, పచ్చిమిర్చి-35.

నగరంలో సినిమాలు

దానవాయిపేట: శ్యామల: **వేట్టయన్**, ఊర్వశి: **సత్యం సుందరం**, సూర్యప్యాలెస్: **ఇద్దరు**, రాజా: **మార్టిన్**, కుమారి, అప్సర: **దేవర**, అశోక: **విశ్వం**, స్వామి: **స్వాగ్**, అనుశ్రీ: **జనక అయితే గనక**, సూర్యమహల్: **జిగ్రా**, శివజ్యోతి: **మార్టిన్**, రంభ: **రాధే కృష్ణ, మానవన్న సూపర్ హీరో(రెండేసి ఆటలు)**, మేనక: **కల్లు కాంపౌండ్, మార్టిన్(రెండేసి ఆటలు)**, వీసీ మహల్: **వేట్టయన్, విశ్వం(రెండేసి ఆటలు).**

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

విద్యార్థులకు అభినందనలు

శ్రీరంగపట్నం (కోరుకొండ), న్యూస్‌టుడే: శ్రీరంగపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన పలువురు విద్యార్థినులను హెచ్‌ఎం ఎస్.వెంకటేశ్వరరావు, ఎస్‌ఎంసీ సత్యనారాయణ తదితరులు అభినందించారు. అండర్ -19 చెస్‌లో కె.ప్రవల్లిక, వాలీబాల్‌కు జి.హేమ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడంతో ఈ మేరకు అభినందనలు తెలిపారు.

ఉచిత ఇసుక శుభపరిణామం

కడియం: ఇసుకపై సీనరేజ్ ఎత్తివేయడంతో పాటు.. ట్రాక్టర్లు ఇతరత్రా ఇసుక రవాణాకు అనుమతించడం హర్షణీయమని మండల తెదేపా అధ్యక్షుడు ... సీఎం చంద్రబాబు నేతృత్వంలో సామాన్యులకు ఉచితంగా ఇసుక అందుబాటులోకి ... వెలుగుబంటి యువరాజు అన్నారు. ... ఇసుకరావడం అభినందనీయమన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

చాలా ఇబ్బందిగా ఉంది

సమస్య: పిడింగొయ్యి పాఠశాల వీధిలో కాలువ పక్కనే చెత్త రోజుల తరబడి ఉంది. రాత్రిళ్లు అక్కడే చెత్త వేయడం వల్ల వ్యర్థాలు కాలువలో కలిసిపోతున్నాయి. దుర్వాసన వస్తోంది. **- కుమార్, స్థానికుడు**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందికి చెత్త తీయమని ఆదేశిస్తాం. **- సూర్యనారాయణ, గ్రామ కార్యదర్శి - న్యూస్‌టుడే, మోరంపూడి**

వీధి కుక్కలతో బెంబేలు

సమస్య: మా ప్రాంతంలో వీధి కుక్కల బెడద చాలా ఎక్కువైంది. గుంపులు కట్టి తిరుగుతూ దాడి చేస్తున్నాయి. రాత్రివేళల్లో బయటకు రావాలంటే భయపడేలా పరిస్థితులు ఏర్పడ్డాయి. చాలా ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు చర్యలు తీసుకోవాలి. **- నాగలక్ష్మి, రామకృష్ణానగర్**

పరిష్కారం: సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. **- శ్రీనివాస్, ఎంపీడీవో - న్యూస్‌టుడే, హుకుంపేట**

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947

స్పందించారు.. సమస్య పరిష్కరించారు

హుకుంపేట, న్యూస్‌టుడే: స్థానిక హుకుంపేట పంచాయతీ పరిధి డీ-బ్లాక్ ఇందిరానగర్ కాలనీలో మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంపై స్థానికుల ఫిర్యాదును అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపి ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. సమస్యకు వెంటనే పరిష్కారం లభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

నాట్య మయూరాలు

ప్రదర్శనల్లో రాణిస్తున్న బాలికలు

హుకుంపేట, న్యూస్‌టుడే: ఆడపిల్లల ఇష్టాన్ని అర్థం చేసుకుని వారికి అండగా నిలిచే తల్లిదండ్రులు చాలా అరుదుగా ఉంటారు.. చదువుకోవడం, ఇంటికే పరిమితం కావడం గురించి ఎక్కువగా ఆలోచించే ఈ కాలంలో నాట్యాన్ని నేర్పించి, ఆ రంగంలో రాణించడానికి పూర్తిగా సహకరించే అమ్మానాన్నలు ప్రత్యేకమే అవుతారు.. తద్వారా ఆ పిల్లలు కూడా పట్టుదలతో సాధన చేసి ఉన్నతంగా రాణిస్తుంటే ఆ అంశం ఆసక్తికరంగా ఉంటుంది. ఆ కోవకే చెందుతారు వీరంతా.. చదువులో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూనే, నాట్యంలోనూ రాణిస్తున్నారు ఈ కూచిపూడి కూనలమ్మలు. అనేక ప్రదర్శనలు ఇచ్చి పతకాలు, బహుమతులు సైతం పొందామని అంటున్నారు ఈ నాట్య మయూరాలు.

చిన్నప్పటి నుంచీ ఆసక్తి



హెచ్.మనీషా

చిన్నప్పటి నుంచీ నాట్యంపై ఆసక్తి ఉంది. మా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నా. గత ఎనిమిదేళ్లుగా నాట్యం నేర్చుకుంటున్నా. ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నా. ఇప్పటికి యాభైకి పైగా ప్రదర్శనలు ఇచ్చాను. మా నాన్న నరసింగరాజు, అమ్మ కృష్ణవేణి. 2023లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, భారత్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించాను.

రాణించాలన్నదే నా ఆశయం



వి.ఝాన్సీ భారతి రెడ్డి

నేను ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. మా నాన్న రాంబాబు, అమ్మ సునీత. నాలుగు సంవత్సరాల వయస్సు నుంచీ నాట్యం నేర్చుకుంటున్నాను. ఇప్పటికి 30కి పైగా ప్రదర్శనలు ఇచ్చాను. అనేక బహుమతులు గెలుచుకున్నాను. బిరుదులు పొందాను. కూచిపూడిలో ఉన్నతంగా రాణించాలన్నదే నా ఆశయం. కళా నందిని, కళా వారధి, గోదావరి కళా కుసుమం, నాట్యకళా మయూరి, నాట్యకళా పద్మం, నాట్య చూడామణి వంటి బిరుదులు సంపాదించాను. ఐఏఎస్ అవ్వాలన్నది నా ఆశయం.

అనేక ప్రదర్శనలు ఇచ్చా..



నేను పదో తరగతి చదువుతున్నా. నాకు నాట్యం అంటే చాలా ఇష్టం. మొత్తం నలభైకి పైగా ప్రదర్శనలు ఇచ్చాను. 2023లో తెలుగు వరల్డ్ రికార్డ్, భారత్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించాను.

- సీహెచ్ తులసి సౌమ్యశ్రీ, పదో తరగతి

నాట్యంలో ఉన్నతంగా ఎదుగుతా



నాకు ఆరేళ్ల వయస్సు నుంచీ నాట్యం నేర్పిస్తున్నారు. 2023లో తెలుగు వరల్డ్ రికార్డు, భారత్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించి నాట్యంలో రాణిస్తున్నా..

- టి.జస్విత బాల సాయిదుర్గ

ఇసుకలోనూ బండెడు కష్టాలు తప్పాయి!



కూటమి ప్రభుత్వంలో సామాన్యుడికి ఇసుక కష్టాలు తప్పాయంటున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో సీతానగరం మండలంలో రెండు, మూడు చోట్ల ఇసుక రేవుల్లో తవ్వకాలు చేసే లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలించుకుపోవడం తప్ప ట్రాక్టరు ఇసుక కూడా స్థానికంగా దొరకని పరిస్థితి ఉండేది. సామాన్యులు ఇల్లు కట్టుకోవాలంటే రేవు వద్దకు వెళ్లి అడిగినంతా ఇచ్చి తెచ్చుకోలేని పరిస్థితుల్లో నిర్మాణాలను కూడా నిలిపివేశారు. లారీ ఇసుక తెచ్చుకోవాలంటే రూ. 25వేలకు పైబడి ఉండేది. ఎడ్ల బండి కూడా రూ. 500 నోట్లు ఇచ్చి తేనే తీసుకునేవారు. కూటమి వచ్చిన తర్వాత ఉచిత ఇసుక విధానంతో పాటు ఎడ్లబళ్లపై అప్పటిలో నుంచి ఇసుక తెచ్చుకోవచ్చునని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఎడ్లబళ్లు ఉన్నవారంతా ఊపిరిపీల్చుకుంటున్నారు. వైకాపా హయాంలో దొడ్డిదారిన రేవుల్లోకి వెళ్లి బండి ఇసుక తేవాలంటే అష్టకష్టాలు పడేవారు. దీంతో బండి ఇసుక రూ. 500 పైబడి ఉండేది. ప్రస్తుతం ఎడ్లబళ్లకు అనుమతులు ఉండడంతో రూ. 300లకు ఇసుక దొరుకుతోంది. దూరాన్ని బట్టి అదనంగా మరో రూ. 50 ఉంటోంది. సీతానగరం, చినకొండేపూడి, రఘుదేవపురం, ముగ్గళ్ల, చీపురపల్లి, కూనవరం తదితర ప్రాంతాల్లో 700కు పైగా ఎడ్లబళ్లు పెరిగాయి. రోజుకు మూడు బళ్ల ఇసుక తోలుకుంటే రూ. వెయ్యి వస్తోందని రఘుదేవపురానికి చెందిన ఎడ్లబండి నిర్వాహకుడు గంగారావు తెలిపారు. **-న్యూస్‌టుడే, సీతానగరం**

ప్రతిభ చూపాలి.. పతకాలు సాధించాలి: ఎమ్మెల్యే బత్తుల



రైఫిల్‌తో లక్ష్యానికి గురిపెట్టిన ఎమ్మెల్యే బత్తుల

సంపతనగరం (రాజానగరం), న్యూస్‌టుడే: పోటీల్లో ప్రతిభ కనబరిచి, పతకాలు సాధించి రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆకాంక్షించారు. రాజానగరం మండలం సంపతనగరంలోని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 68వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రైఫిల్ షూటింగ్ పోటీలను శనివారం ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. డీఈవో కె.వాసుదేవరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తోందన్నారు. రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్స్ ఛైర్మన్ టి.కె.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి ఎస్‌ఆర్‌కే స్వామి మాట్లాడుతూ.. ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 380 మంది క్రీడాకారులు, 80 మంది కోచ్‌లు హాజరైనట్లు వివరించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

● లాలాచెరువు హౌసింగ్‌బోర్డుకాలనీలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఎమ్మెల్యే నిర్వహించారు. బత్తుల వెంకటలక్ష్మి, అదనపు కమిషనర్ ఎస్.వెంకటరమణ, సీహెచ్. సత్యనారాయణరాజు పాల్గొన్నారు.



కడియపులంకలో పుల్లా చంటియ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి దుర్గేష్

నర్సరీ రంగంలో పెద్దదిక్కును కోల్పోయాం: మంత్రి దుర్గేష్

కడియం, న్యూస్‌టుడే: పుల్లా చంటియ్య మృతితో నర్సరీ రంగంలో పెద్దదిక్కును కోల్పోయామని, ఆయన లేని లోటు తీర్చలేనిదని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కడియపులంకలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన సత్యదేవా నర్సరీ అధినేత, నర్సరీ సంఘం మాజీ అధ్యక్షుడు పుల్లా సత్యనారాయణ (చంటియ్య) కుటుంబాన్ని ఆయన శనివారం ఉదయం పరామర్శించారు. చంటియ్య చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, సీసీసీ ఎండీ పంతం కొండలరావు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు తదితరులు కూడా వేర్వేరుగా పరామర్శించారు.

అయ్యప్ప స్వాములకు రోజూ భిక్ష ఏర్పాటు

గోకవరం, న్యూస్‌టుడే: అయప్ప స్వాములకు 41 రోజుల పాటు రోజూ మధ్యాహ్నం భోజనాలు (భిక్ష) ఏర్పాటు చేస్తున్నట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక దేవీచౌక్ అమ్మవారి సేవకులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. స్థానిక సత్యకృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 23 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. వరసాల ప్రసాద్, ఇనకోటి పెద్దలు, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్నదొర తదితరులు పాల్గొన్నారు.

పింఛనర్లకు ఉచిత వైద్యశిబిరం

అనపర్తి గ్రామీణం: అనపర్తిలోని రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘ కార్యాలయం వద్ద శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత మధుమేహ, దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం సంఘ అధ్యక్షులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డా.అమర్, డా.దుర్గాప్రసాద్, డా.విజయ దంత, కంటి సమస్యలు, మధుమేహంపై అవగాహన కల్పించారు.

అవకతవకలపై విచారణకు డిమాండ్



అధికారులను ప్రశ్నిస్తున్న రైతులు

నందరాడ (రాజానగరం), న్యూస్‌టుడే: నందరాడ సహకార సంఘంలో అవకతవకలపై విచారణ జరపాలని.. వాస్తవాలను సభ్యులకు తెలియజేయాలని రైతులు డిమాండ్ చేశారు. సొసైటీ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. అధ్యక్షత వహించాల్సిన పర్సన్ ఇన్‌ఛార్జి రాకపోవడం పట్ల సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. గత సమావేశంలో రైతులు ఎవరూ హాజరు కాకపోగా.. ఈసారి పర్సన్ ఇన్‌ఛార్జి గైర్హాజరుపై విస్మయం వ్యక్తం చేశారు. నిర్వహణకు వచ్చిన ఇద్దరు అధికారులు తామెవరో, ఏ అధికారంతో వచ్చారో చెప్పకుండా సమావేశం నిర్వహించడం చూస్తే సహకార వ్యవస్థ పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోందని రైతులు మైరెడ్డి గంగాధరం, అడబాల గణపతిరావు, ఆళ్ల శివనాగరాజు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లాభాల బాటలో ఉండే సొసైటీ నష్టాల్లో ఎందుకు నడుస్తోందని ప్రశ్నించారు. సొసైటీ స్థాపించిన నాటి నుంచి ఇప్పటి వరకు లాభనష్టాల వివరాలు తెలపాలని, సొసైటీ సర్వసభ్య సమావేశానికి రైతులు తక్కువ సంఖ్యలో రావడానికి గల కారణాలు విశ్లేషించాలన్నారు. రూ. 34 కోట్ల టర్నోవర్ ఉన్న సొసైటీ రూ. 22 కోట్లకు ఎందుకు పడిపోయిందని.. రూ. 1.20 కోట్లు ఉండే బంగారం పై రుణాలు రూ. 20 లక్షలకు ఎందుకు పడిపోయాయని వారు ప్రశ్నించారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు అడుసుమిల్లి ఉదయ్, ఉల్లి శివ, గోలి రాజు, అడుసుమిల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయంగా అట్లతద్ది పూజలు



రంగాపురంలో చెరువు వద్ద..



పందలపాకలో కాలువ ఒడ్డున పూజలు నిర్వహిస్తున్న మహిళలు

బిక్కవోలు, అనపర్తి గ్రామీణం: మండలంలోని పలు గ్రామాల్లో అట్లతద్ది పూజా కార్యక్రమాలు జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చెరువులు, కాలువల ఒడ్డున గౌరీదేవి ప్రతిమలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ముత్తయిదువులకు తాంబూలాలు అందజేశారు.

వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు గైట్‌లో డిప్లొమో కోర్సులు

రాజానగరం: గైట్ పాలిటెక్నిక్ కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరంలో వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం డిప్లొమో కోర్సులను ప్రారంభించామని జీజీయూ రిజిస్ట్రార్ పీఎంఎం ఎస్‌శర్మ, డైరెక్టర్ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఇంటర్మీడియల్ ఎంపీసీ గ్రూప్‌తో ఉత్తీర్ణులైన వారు, పదో తరగతి ఉత్తీర్ణులై రెండు సంవత్సరాల పాటు ఐటీఐ పూర్తి చేసిన వారు కూడా అర్హులని తెలిపారు. కోర్సు అభ్యసించేందుకు ఉమ్మడి గోదావరి జిల్లాలలో తమ కళాశాలకు మాత్రమే ప్రభుత్వ అనుమతులు లభించాయని చెప్పారు. లేటరల్ ఎంట్రీ విద్యార్థుల మాదిరే వీరూ నేరుగా ద్వితీయ సంవత్సరం పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశిస్తారని, రెండు సంవత్సరాల పాటు అభ్యసించవలసి ఉంటుందన్నారు. అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకు జరుగుతుందన్నారు. వివరాలకు 88866 60481 నెంబరులో సంప్రదించాలని కోరారు.

తెదేపా నేత అభిరామ్ పుట్టినరోజు వేడుకలు

కోరుకొండ: కోరుకొండ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మండపంలో శనివారం రాత్రి మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తనయుడు అభిరామ్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొని అభిరామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గజమాలతో సత్కరించారు. తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేకు కోశారు. శ్రీరంగపట్నంలోనూ పెనకటి శివాజీ, గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లోనూ పాల్గొని కేక్ కోశారు. ఆయా కార్యక్రమాల్లో కర్రి గణేష్, మింగి లక్ష్మీనారాయణ, బద్దిరెడ్డి దొర, కొయ్యా సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త వంగడాలతో దిగుబడులు ఆశాజనకం

రంగంపేట: కొత్త వరి వంగడాలతో చేపట్టిన సాగు ఆశాజనకంగా ఉండి.. అధిక దిగుబడులు వస్తున్నాయని ఏరువాక కేంద్రం జిల్లా సమన్వయకర్త చల్లా వెంకట నరసింహారావు అన్నారు. శనివారం రంగంపేటలో వ్యవసాయ విద్యార్థులకు సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీటీ 2841 (నల్ల బియ్యం), బీపీటీ 2868 (ఎర్ర బియ్యం), బీపీటీ 3082 (సాధారణ రంగు) రకాలు కొన్ని చీడపీడలను తట్టుకుని అధిక దిగుబడులు లభిస్తున్నాయని తెలిపారు. శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్‌తో పాల్గొన్నారు.

పేద, ప్రతిభావంతులకు రూ.3 లక్షల విరాళం

కానవరం (రాజానగరం): కానవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రోత్సాహక నగదు అందించేందుకు వీలుగా వాడ్రేవు వీర్రాఘవచక్రవర్తి, సీతారామలక్ష్మి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా వాడ్రేవు సోమరాజు ముందుకొచ్చారు. తన తల్లి దండ్రుల పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా రూ.3 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయగా వచ్చే వడ్డీ ద్వారా విద్యార్థులకు ఆర్థిక సాయం అందించాలని సోమరాజు కోరినట్లు హెచ్‌ఎం ఎన్.హరికృష్ణ తెలిపారు. సమావేశంలో సర్పంచి మద్దా లక్ష్మి, యాళ్ల వెంకటరత్నం, కె.వెంకటరమణి, సంగిత సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన రైతులు



రహదారిపై ఆందోళన చేస్తున్న కోరుకొండ, శ్రీరంగపట్నం గ్రామాల రైతులు

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ పంచాయతీ ఆవరణలో శనివారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభ గందరగోళంగా మారింది. ముందుగా సభలో అధికారులు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ క్రమంలోనే తమ భూములకు రిజిస్ట్రేషన్లు కల్పించాలంటూ కొందరు రైతులు డిమాండ్ చేశారు. బాధితుల్లో ఒకరైన కుంచె వెంకటరమణ సభలో తమ గోడు విన్నవించుకున్నారు. నిషేధిత జాబితాలో కోరుకొండ భూములను చేర్చడంపై మండిపడ్డారు. సంబంధం లేని భూములను చేర్చి 2014 నుంచి రైతులను, ప్రజల్ని ఇబ్బంది పెట్టడాన్ని వ్యతిరేకించారు. కార్యక్రమానికి హాజరైన ఆర్డీవో కృష్ణ నాయక్‌కు సమస్యను వివరించారు. వెంకటరమణ ఆధ్వర్యంలో కోరుకొండ, శ్రీరంగపట్నం గ్రామాలకు చెందిన రైతులు రెవెన్యూ సభను బహిష్కరించి బయటికి వచ్చారు. పంచాయతీ ఎదురుగా ప్రధాన రహదారిపై కొద్దిసేపు ఆందోళనకు దిగడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు వారికి నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

అనపర్తి గ్రామీణం: ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని అనపర్తి సీఐ సుమంత్, ఎస్సై శ్రీను నాయక్ అన్నారు. అనపర్తి వర్తక సంఘం కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం వర్తకులు, తోపుడుబండి వ్యాపారులతో సమావేశమయ్యారు. వర్తక సంఘం అధ్యక్షుడు కొవ్వూరి వెంకటరామారెడ్డి, చిరు వ్యాపారులు పాల్గొన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ధవళేశ్వరం: ధవళేశ్వరం ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాల యజమానులకు ట్రాఫిక్ నిబంధనలపై ధవళేశ్వరం సీఐ గణేష్ శనివారం అవగాహన కల్పించారు. బ్యారేజీ కూడలి, గొల్లపేట, లక్ష్మీజనార్దన స్వామి కాలనీ, కాటన్‌పేట తదితర ప్రాంతాల్లో విజబుల్ పోలీసింగ్‌లో భాగంగా పెట్రోలింగ్ నిర్వహించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో శతశాతం హాజరుండాలి

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): చిన్నారుల్లో పోషకాహార లోపం, రక్తహీనతను అధిగమించేలా న్యూట్రీ, కిచెన్ గార్డెన్ల ఏర్పాటుకు పోషణ్ వాటికాస్ కాంపోనెంట్ కింద కేంద్ర ప్రభుత్వం ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి రూ. 10 వేల చొప్పున అందిస్తోందని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. రాజమహేంద్రవరం నగరం, గ్రామీణ పరిధిలో పలు అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ శనివారం సందర్శించారు. చిన్నారుల హాజరు శాతం తక్కువగా ఉండటాన్ని గమనించారు. నూరుశాతం హాజరు ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

భూసమస్యలు పరిష్కరిస్తాం

రాజవోలు (బొమ్మూరు): ప్రభుత్వ భూమి ఆక్రమించి ఎవరైనా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహసీల్దారు రాజబాబు తెలిపారు. రాజవోలులో రెవెన్యూ గ్రామసభ శనివారం నిర్వహించారు. తెదేపా నాయకుడు నిమ్మలపూడి రామకృష్ణ, సర్వేయర్ భువనేశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సోమ, మంగళవారం బొమ్మూరులో నిర్వహిస్తామని డీటీ రాజబాబు తెలిపారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి జరుగుతుందన్నారు.

అనపర్తి గ్రామీణం: భూముల రీసర్వే సందర్భంగా తలెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహిస్తోందని తహసిల్దారు అనిల్ కుమార్ అన్నారు. అనపర్తి మండలం కుతుకులూరులో శనివారం గ్రామసభ నిర్వహించారు. మొత్తం 32 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దారు తెలిపారు.



బిక్కవోలు: సభలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే మోహన్‌రావు

బిక్కవోలు: గతంలో నిర్వహించిన భూముల రీసర్వేలో లోపాలు జరిగాయని, సమయం ఇవ్వకుండా రోజుకు 20 ఎకరాలు, 30 ఎకరాలు పూర్తి చేయాలంటూ ఒత్తిడి చేశారని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే మోహన్‌రావు అన్నారు. శనివారం తొస్సిపూడిలో జరిగిన రెవెన్యూ గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తహసీల్దారు కృష్ణ పాల్గొన్నారు.

ముగ్గురు కాల్‌మనీ నేరస్థుల అరెస్టు

ఏలూరు నేరవార్తలు: అధిక వడ్డీలకు అప్పులివ్వడం.. సకాలంలో నగదు ఇవ్వకపోతే బాధితులను బెదిరించడం.. ఇళ్లలోకి దౌర్జన్యంగా ప్రవేశించి మహిళలను లైంగికంగా వేధించడం.. తదితరాలకు పాల్పడుతున్న ముగ్గురు కాల్‌మనీ నేరస్థులను ఏలూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ వివరాలు వెల్లడించారు. సత్రంపాడు టెలికాంనగర్‌కు చెందిన మేడపాటి సుధాకర్‌రెడ్డి, అతడి అనుచరులు అల్లాడ లావణ్య, తూర్పు గోదావరి జిల్లా అనపర్తికి చెందిన వీరమల్ల రాజేశ్‌ను ఈ కేసులో అరెస్టు చేశామన్న ఆయన.. వీరిపై మొత్తం 7 కేసులు నమోదైనట్లు వివరించారు

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

రాజానగరం: ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నరేంద్రపురం గ్రామ శివారులో శుక్రవారం అర్ధరాత్రి తరువాత జరిగింది. ఈ ప్రమాదంలో కోరుకొండకు చెందిన ముమ్మిడివరపు రామానుజ సునీల్ (34) మృతి చెందాడు. సీఐ ఎస్.పి.వీరయ్యగౌడ్ తెలిపిన సమాచారం మేరకు.. రాజానగరం శివారులో ఉన్న ఒక రైస్‌మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్న సునీల్ రాత్రి విధులు ముగించుకుని తన ద్విచక్రవాహనంపై కోరుకొండ వెళుతున్నారు. ఈ సందర్భంలో నరేంద్రపురం శివారులో అతివేగంతో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఢీ కొనడంతో సునీల్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని శనివారం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వెంకన్నకు వెండి పళ్లెం సమర్పణ

దేవరపల్లి: దేవరపల్లిలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి ఏలూరు జిల్లా కొయ్యలగూడెనికి చెందిన మండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు రూ.50 వేలు విలువ గల వెండి పళ్లెన్ని శనివారం సమర్పించారు. స్థానికుల సుతాపల్లి గోపాలకృష్ణ కుమారులు వెంకటరామారావు, సత్యానంద ఇక్కడి అభిషేకం పళ్లెం, నక్షత్ర హారతి, గంట అందజేశారు. దాతల పేరిట ప్రత్యేక అభిషేకాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

బోధనోపకరణాల ప్రదర్శన

ఉండ్రాజవరం: మండలంలోని కాల్దరి మూడో నంబరు పాఠశాలలో ఉపాధ్యాయిని పులి కుసుమ ఆధ్వర్యంలో నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన బోధనోపకరణాలను శనివారం ప్రదర్శించారు. వాటి తయారీ, ఉపయోగాల గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయిని సుబ్రహ్మణ్యకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

వైభవంగా ఊరేగింపు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం వెలగదుర్రు గ్రామ దేవత ముత్యాలమ్మ ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. బుట్టబొమ్మలు, బేతాళ వేషధారణలు, నృత్యాల నడుమ అలంకరించిన వాహనంలో అమ్మవారిని ఊరేగించారు.

గోపాలపురం తహసీల్దార్‌గా విద్యాపతి



గోపాలపురం: గోపాలపురం తహసీల్దారుగా సీహెచ్ విద్యాపతి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్‌గా పని చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా గోపాలపురం వచ్చినట్లు తెలిపారు. మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

సృజనకు పదును



విజేతలతో ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, కరస్పాండెంట్ మనోహర్

'ఈనాడు' ఆధ్వర్యంలో కొవ్వూరులోని నారాయణ పాఠశాలలో శనివారం ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థులపై ఇంటర్నెట్ ప్రభావం', 'ఇంటర్నెట్ వినియోగంపై లాభాలు, నష్టాలు' అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 92 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎస్.పూజితామణి, డి.దత్తసాయి, కె.నాగేంద్రబాబుకు ప్రధానోపాధ్యాయుడు ఎం.రాంబాబు, కరస్పాండెంట్ మనోహర్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, చాగల్లు**

అన్నదాతకు కష్టం.. ప్రజలకు ధరాఘాతం

పర్యవేక్షణ లోపంతో లక్ష్యానికి దూరమైన రైతు బజార్లు

న్యూస్‌టుడే, చాగల్లు

ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందించడంతోపాటు రైతులు వ్యవసాయోత్పత్తులను గిట్టుబాటు ధరకు విక్రయించుకునేందుకు వీలుగా తెదేపా హయాంలో రైతు బజార్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మార్కెటింగ్ శాఖ నిర్వహణలో జిల్లా జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో మండల కేంద్రాల్లో వీటిని ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు తొలుత తెదేపా పాలనలో కొవ్వూరు పట్టణంలోను, తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ఆధ్వర్యంలో చాగల్లు, తాళ్లపూడి మండలాల్లో వీటిని ప్రారంభించారు. పర్యవేక్షణ గాలికొదిలేయడంతో అలంకారప్రాయంగా మారి ఆనతి కాలంలోనే రెండు మూతపడ్డాయి. మార్కెట్ కమిటీ నిధులతో కొవ్వూరు రైతు బజారులో పది చాగల్లులో అయిదు, తాళ్లపూడిలో ఆరు దుకాణాలు ఏర్పాటు చేశారు. ప్రచార లోపమో, ఇతర కారణాల వల్లో కొవ్వూరులో నాలుగు, చాగల్లులో మూడు దుకాణాల్లో మాత్రమే రైతులు కూరగాయల విక్రయాలకు ముందుకొచ్చారు. అవి కూడా కొంతకాలమే తర్వాత చాగల్లు, తాళ్లపూడిలో పూర్తిగా మూతపడ్డాయి. రైతు బజార్లు వాహనాల నిలిపే పార్కింగ్ స్థలాలుగా, అసాంఘిక కార్యక్రమాలకు నెలవులుగా మారాయి. కొవ్వూరులో మాత్రం నామమాత్రంగా రెండు దుకాణాలు నిర్వహిస్తున్నారు. అయితే ఇక్కడి, బయట మార్కెట్ ధరల్లో వ్యత్యాసం లేకపోవడంతో వినియోగదారులు రైతు బజారుపట్ల అంతగా ఆసక్తి చూపడం లేదు.



కొవ్వూరులో ఏళ్ల తరబడి ఖాళీగా దుకాణాలు



చాగల్లులో పార్కింగ్ స్థలంగా రైతు బజార్

పర్యవేక్షణ లోపమే..

ప్రతి రైతు బజారుకు ఎస్టేటు అధికారిని నియమించారు. ఆయన రైతులను సమీకరించి, బజార్ అభివృద్ధికి కృషి చేయాల్సి ఉంటుంది. ధరల నియంత్రణ బాధ్యత కూడా వీరిదే. అధిక ధరల సమయంలో రాయితీపై ఉల్లిపాయలు, టమాటాలు తదితరాలు ప్రజలకు అందించాల్సి ఉన్నా.. ఈ దిశగా చర్యలు కానరావడం లేదు. రైతు బజార్ల నిర్వహణ, ఎస్టేటు అధికారులపై పర్యవేక్షణ కానరావడం లేదు. దీంతో కార్యాలయానికి అధికారులు వచ్చిన దాఖలాలు అరుదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కొవ్వూరులో ప్రధాన కూడలికి మారుస్తాం..

కొవ్వూరు రైతు బజార్ పట్టణ శివారు ప్రాంతంలో ఉండడంతో వినియోగదారులు రావడం లేదు. దీంతో రైతులు దుకాణాల ఏర్పాటుకు ముందుకు రావడం లేదు. రైతు బజార్‌ను బస్టాండ్ వంటి ప్రధాన కూడలికి మార్పు చేసేందుకు ప్రతిపాదన సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించాం. వారి ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటాం.

- ఈ.భాస్కరరావు, ఇన్‌ఛార్జి ఎస్టేటు అధికారి

విశ్రాంత ఉద్యోగుల సమావేశం

నిడదవోలు : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం కుందుల ప్రభాకరం అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు సంఘానికి కుర్చీలను అందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏవీ రమణ, కోశాధికారి లక్కు తులసమ్మ, సభ్యులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో అర్జీల స్వీకరణ

తాళ్లపూడి, ఉండ్రాజవరం, చాగల్లు : తాళ్లపూడి మండలంలోని పోచవరం పంచాయతీ పరిధిలోని రాగోలపల్లి, ఉండ్రాజవరం మండలం దమ్మెన్ను, కొవ్వూరు మండలం ఆరికిరేవుల శనివారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించి రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

కోళ్లఫారాల కాలుష్యంపై ఆందోళన

పెరవలి : కోళ్లఫారాల కాలుష్యంతో ఆరోగ్యం దెబ్బతింటోందని, నియంత్రణ చర్యలు చేపట్టాలని నడుపల్లి, కానూరు గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు నడుపల్లిలో నిర్వహించిన గ్రామసభలో అధికారులకు విన్నవించారు.



నిడదవోలు చిన్నకాశీరేవులో గౌరీదేవి వ్రతం ఆచరిస్తున్న మహిళలు

ఘనంగా అట్లతద్ది వేడుకలు

నిడదవోలు: నిడదవోలు పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం అట్లతద్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయం నుంచి ఉపవాసం ఉండి సాయంత్రం చిన్నకాశీరేవుకు చేరుకుని గౌరీదేవి వ్రతం చేసి వాయనాలు కాలువలో విడిచిపెట్టారు.

పెరవలి : ముక్కామలలో కాలువ వద్ద మహిళలు గౌరీదేవికి పూజలు చేశారు. అజ్జరంలో ఊయలలు ఊగారు.

ఉండ్రాజవరం: మండలంలోని వేలివెన్ను, ఉండ్రాజవరం, కాల్దరి, వడ్లూరు, పసలపూడి, మోర్త తదితర గ్రామాల్లో మహిళా భక్తులు కాలువ రేవుల వద్ద పూజలు చేశారు. కచేరీ చావిడి వద్ద ఏర్పాటు చేసిన ఊయల ఊగారు. పేరంటాళ్లకు వాయినాలు అందజేశారు. గోపూజ చేశారు.

శరణం దుర్గమ్మా



దేవరపల్లి: దేవి నవరాత్రులను పురస్కరించుకుని దేవరపల్లి మూడు బొమ్మల సెంటర్‌లోని కొలువైన సౌభాగ్య దుర్గాంబిక అమ్మవారి ఊరేగింపు వేడుకలు శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా రూ.1.50 లక్షలు వెచ్చించి ప్రత్యేకంగా పచ్చిపూలతో అలంకరించిన వాహనంలో అమ్మవారిని కొలువు దీర్చి పుర వీధుల్లో ఊరేగించారు. అమ్మవారి ప్రతిమను పంచాయతీ వార్డు సభ్యులు తంగెళ్ల సుబ్రహ్మణ్యం రూ. 1.50 లక్షలకు పాడుకుని ఊరేగింపు నిర్వహించారు.

వెంకన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు



దేవరపల్లి: దేవరపల్లిలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహకిషోర్, లావణ్య దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీదేవి, భూదేవి, వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ముఖ మండపంలో అర్చకులు ఎస్పీ దంపతులకు ఆశీర్వచనలు అందజేశారు. అలయ కమిటీ ఆధ్వర్యంతో స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది డిసెంబరు నాటికి ఆర్వోబీ పూర్తి



ఆర్వోబీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి దుర్గేష్

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పట్టణంలో రూ. 184.74 కోట్లతో చేపట్టిన ఆర్వోబీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఆయన శనివారం పనులను పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం 20 శాతం పనులు పూర్తయ్యాయని, 80 శాతం ఇంకా పూర్తి కావాల్సి ఉందన్నారు. కాలువల నుంచి రైతులకు సాగునీరు అందించడం వల్ల నిర్మాణ పనులు ఆలస్యమవుతున్నాయన్నారు. నవంబరు మొదటి వారంలో ర.భ., జలవనరుల శాఖాధికారులు, రైతులు సమావేశమై నీటి విడుదల ఎప్పుడు నిలుపుదల చేయాలో నిర్ణయించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆర్వోబీ నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా 20 సెంట్లు భూమి సేకరించాల్సి ఉందన్నారు. ఆయన వెంట ర.భ.శాఖ ఈఈ జి.రూప్‌కుమార్, డీఈ బీవీ రమణ, ఏఈ ఎం.శ్రీనివాస్‌విజయ్, కౌన్సిలర్ చిలకల శారదాదేవి, తెదేపా పట్టణ, జనసేన, భాజపా అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్, నీలం రామారావు ఉన్నారు.

నాగరాజు మృతికి సంతాపం

పెరవలి: జనసేన మండల ఉపాధ్యక్షుడు, కానూరుకు చెందిన పెనుగర్తి నాగరాజు(42) గుండెపోటుతో శనివారం మరణించారు. ఆయన మృతదేహానికి మంత్రి దుర్గేష్ నివాళి అర్పించారు. పార్టీ విజయానికి కృషిచేసిన నాగరాజు గుండెపోటుతో మృతిచెందడం దురదృష్టకరమన్నారు. కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట పార్టీ మండలశాఖ అధ్యక్షుడు పిప్పర రవి, నాయకులు పాలా వీరాస్వామి, రంకిరెడ్డి ప్రసాదు, సంగీత నాగు, పోలిరెడ్డి రాంబాబు, కాకర్ల నాని, తెదేపా నాయకులు వాకలపూడి వీర్రాజు, ముళ్లపూడి రాజు తదితరులున్నారు.

ఆశ్రమాల్లో వసతులపై ఆరా

దేవరపల్లి, న్యూస్‌టుడే: హైకోర్టు ఆదేశాల మేరకు కొవ్వూరు రెండవ ఏజేఎఫ్‌సీఎం జడ్జి కె.నాగలక్ష్మి శనివారం గొల్లగూడెంలోని లగడపాటి రామలక్ష్మమ్మ-రామానాయుడు దివ్యాంగుల ఆశ్రమం, గౌరీపట్నంలోని నిర్మలగిరి ఆశా నికేతన్ ఛారిటబుల్ ట్రస్ట్‌ను పరిశీలించారు. వసతులపై ఆరా తీశారు. దివ్యాంగులతో మాట్లాడి బాగోగులు తెలుసుకున్నారు. వంటశాల, సామగ్రిని పరిశీలించారు. ఆశ్రమ ఛైర్మన్ కాగిత భాస్కర్‌రావు పారిశుద్ధ్యం, తాగునీరు, పింఛను తదితర సమస్యలను జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



గొల్లగూడెంలోని దివ్యాంగుల ఆశ్రమంలో వివరాలు తెలుసుకుంటున్న జడ్జి కె.నాగలక్ష్మి



సీమంతాల కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు తదితరులు

మహిళలే మహారాణులు

చాగల్లు, న్యూస్‌టుడే: మహిళలను అన్ని రంగాల్లో ముందుంచేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక కల్యాణ మండపంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి 'బేటి బచావో. . బేటి పడావో' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంతమణి రామకృష్ణ సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భావన రత్నకుమారి, ఎంపీపీ కాకర్ల నారాయుడు, జడ్పీటీసీ సభ్యులు బొంతా వెంకటలక్ష్మి, తెదేపా పట్టణాధ్యక్షుడు దాయన రామకృష్ణ, నాయకులు మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి టి.వి.రామారావు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి

చాగల్లు: పల్లె పండగ ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. చాగల్లు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. చాగల్లు, నెలటూరులో రూ.10 లక్షల చొప్పున, మీనా నగరంలో రూ.12 లక్షలు, బ్రాహ్మణగూడెంలో రూ.5 లక్షలు, ఊనగట్లలో రూ.12.5లక్షలతో సిమెంట్ రహదారుల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాయకులు ఆళ్ల హరిబాబు, నాదెళ్ల శ్రీరామ్, కేతా సాహెబ్, గారపాటి బాబూరావు, జడ్పీటీసీ సభ్యులు విజయదుర్గ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ చిన్నరాముడు

చాగల్లు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి సిబ్బందితో కలిసి తహసీల్దార్లు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు తెలిపారు. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో శనివారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భూసేకరణ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. సాగునీటి, ఇతర పన్నుల వసూలుపై దృష్టి సారించాలన్నారు. ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ఈనెల 23న నిర్వహించనున్న జిల్లా స్థాయి సమావేశానికి అన్ని వివరాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో రాణి సుస్మిత, అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రులపై పర్యవేక్షణ అవసరం

నల్లజర్ల, న్యూస్‌టుడే : ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహణపై ప్రభుత్వ వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరని జిల్లా వైద్య ఆరోగ్యాధికారి కె. వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన శనివారం నల్లజర్లలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ల్యాబ్, ఫార్మసీ, ఐసీయూలో బెడ్లు, దస్త్రాల నిర్వహణ, అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పరిరక్షించే విషయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతను బాధ్యతగా తీసుకుని ప్రభుత్వ వైద్యులు సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా అధికారులు కుమారస్వామి, షమ్మీకుమార్, నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి గంగాధరరావు తదితరులున్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

క్రీడల్లో గురుకులం విద్యార్థినుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థినులతో ప్రిన్సిపల్ ఉమాదేవి, ఉపాధ్యాయులు

గోపాలపురం, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి.ఉమాదేవి తెలిపారు. అండర్-14, 17, 19 విభాగాల్లో రేస్‌బాల్, పరుగు, వాలీబాల్, త్రోబాల్, సాఫ్ట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, రగ్బీ, యోగా, బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపారన్నారు. వారిని, శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయులు శిరీష, గౌతమిని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

టీబీ వ్యాధిగ్రస్థులను దత్తత తీసుకోవాలి



రికార్డులు పరిశీలిస్తున్న వసుంధర

నిడదవోలు, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార నిమిత్తం టీబీ వ్యాధిగ్రస్థులను దత్తత తీసుకునేందుకు దాతలు ముందుకు రావాలని లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ జిల్లా అధికారిణి డాక్టర్ ఎన్.వసుంధర కోరారు. నిడదవోలు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ఎన్టీఆర్ అర్బన్ హెల్త్ అండ్ వెల్త్ సెంటర్‌ను శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్థుల వివరాలు తెలుసుకుని వారి ఇళ్లకు వెళ్లి మందులు వాడుతున్న విధానాన్ని, రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట డీపీఎంవో మోషె, ఎస్టీఎస్ పోతురాజు, ఆశా జ్యోతి ఉన్నారు.

పిడుగులు పడి చెరకుతోట దగ్ధం

తాళ్లపూడి: మండలంలోని గజ్జరంలో శనివారం పిడుగులు పడి నాలుగు ఎకరాల్లో చెరకు తోట దగ్ధమైంది. స్థానికుల వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన మద్దుకూరి సత్యనారాయణ(పెదబ్బులు) అన్నదేవరపేట, గజ్జరం సరిహద్దులో 18 ఎకరాల్లో చెరకు తోట వేశారు. ఇందులో రెండు ఎకరాలు సొంతం కాగా, మిగిలింది కౌలుకు తీసుకున్నారు. శనివారం సాయంత్రం వాతావరణ మార్పులతో ఈదురు గాలులతోపాటు పిడుగులు పడ్డాయి. అవి సత్యనారాయణ సాగు చేసిన చెరకు తోటలోనూ పడడంతో నాలుగు ఎకరాల్లో తోట దగ్ధమైంది. అదే సమయంలో వర్షం కురవడం కొంత మేలు చేసిందని లేనిపక్షంలో నష్టం తీవ్రస్థాయిలో ఉండేదని తెలిపారు. ఎకరానికి కౌలు రూ.35 వేలు, పెట్టుబడి సుమారు రూ.70 వేలు వరకు అయినట్లు రైతు సత్యనారాయణ తెలిపారు. జనవరి నెలలో చెరకు తోట పక్వానికి వచ్చేదని, అంతలోనే ఇలా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వివాహితను వేధిస్తున్న కుటుంబ సభ్యులపై కేసు

చాగల్లు, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైన భర్త కుటుంబ సభ్యులతో కలిసి తనను వేధిస్తూ ఇంటి నుంచి బయటకు పంపించేశారని వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం కొవ్వూరు మండలం పశివేదలకు చెందిన కె.రాజేష్‌కు ఝాన్సీతో రెండేళ్ల క్రితం వివాహమైంది. ఆ సమయంలో కట్నం, కానుకలు ఇచ్చినప్పటికీ మద్యానికి బానిసైన రాజేష్ కుటుంబ సభ్యులతో కలసి ఝాన్సీని అదనపు కట్నం కోసం వేధించడంతోపాటు ఇటీవల ఇంటి నుంచి పంపించి వేశారు. దీనిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజేష్‌తోపాటు కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీహరి తెలిపారు.

తోట నరికేసిన ఇద్దరిపై..

చాగల్లు, న్యూస్‌టుడే: పాత గొడవల నేపథ్యంలో తన ఆధీనంలో ఉన్న తోటను నరికివేసి తనను భయభ్రాంతులకు గురిచేశారని మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ శ్రీనివాసరావు తెలిపారు. కొవ్వూరు మండలం దేచర్లకు చెందిన కె.నవితేశ్వరి సుమారు నాలుగేళ్ల కిందట జీడిమామిడి తోట వేశారు. అదే గ్రామానికి చెందిన వి.సుబ్బలక్ష్మి, వి.రాంబాబులు ఆ భూమిని స్వాధీన పరచుకోవాలనే ఉద్దేశంతో జీడిమామిడి చెట్లను నరికివేసి, తనను భయభ్రాంతులకు గురి చేశారని నవితేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

అమ్మో.. నిడదవోలులో పోస్టింగా..?

✦ భయపడుతున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పోలీస్ సర్కిల్ ప్రశాంతతకు నిలయమని పేరు. కాని ఇక్కడ పని చేసిన పలువురు సీఐలు వివిధ వివాదాల్లో చిక్కుకొని శిక్షకు గురవుతున్నారు. గతంలో ఇక్కడ సీఐగా పనిచేస్తూ సాంబశివరావు ఒక కేసు విషయంలో రూ.5 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక అధికారులకు చిక్కారు. అనంతరం పనిచేసిన అప్పలస్వామి పలు వివాదాల్లో ఇరుక్కోవడంతో ఉన్నతాధికారులు విచారించి వీఆర్‌కు పంపారు. కె.వెంకటేశ్వరరావు అనే సీఐ సాధారణ ఎన్నికల సమయంలో జనసేన కార్యకర్తను బెదిరించిన సంఘటనలో వీఆర్‌కు పంపారు. ప్రస్తుత సీఐ వి.శ్రీనివాసరావును ముక్కామలలో జరిగిన జూదం కేసుకు సంబంధించి సస్పెండ్ చేశారు. దీంతో నిడదవోలు సర్కిల్ అంటేనే పలువురు సీఐలకు అమ్మో అనే పరిస్థితి వచ్చింది. సర్కిల్ కార్యాలయానికి వాస్తు దోషం ఏమైనా ఉందా అంటూ పలువురు చమత్కరించుకుంటున్నారు.

భయపెడుతున్న గ్రామ సింహాలు

న్యూస్‌టుడే, నల్లజర్ల



ప్రకాశరావుపాలెం కూడలిలో ఇలా..

నల్లజర్ల మండల పరిధిలోని గ్రామాల్లో శునకాల బెడద అధికమవుతోంది. గుంపులుగా రహదారులపై చేరి అటుగా రాకపోకలు సాగించే వారి వెంటపడి దాడులకు దిగుతున్నాయి. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. వాహనాలను సైతం వెంబడిస్తుండడంతో వాటి బారి నుంచి తప్పించుకునే క్రమంలో వాహనాలు అదుపుతప్పి చోదకులు, ప్రయాణికులు గాయాలపాలవుతున్నారు. రాత్రి వేళల్లో గ్రామాల కూడళ్లల్లో కుక్కలు గుంపులుగా చేరి బిగ్గరగా అరుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇటీవల జగన్నాథపురంలో బాలుడితోపాటు మరో ముగ్గురిని కరవంతో సమీపంలో ఉన్న ఆసుపత్రులో చికిత్స పొందారు. నల్లజర్ల ప్రభుత్వాసుపత్రిలో గత ఆరు నెలల్లో 481 మందిని కుక్కలు కరిచాయి. వారిలో పురుషులు 247, మహిళలు 117, చిన్నారులు 117 ఉన్నాయి. ఉదయం పనులకు వెళ్లేటప్పుడు, సాయంత్రం వచ్చే సమయంలో ద్విచక్రవాహనాల వెంట పడుతున్నాయని అచ్చుత సత్యనారాయణ అనే తాపీ కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా కుక్క కాటుకు గురైన వారు అశ్రద్ధ చేయకుండా ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలని నల్లజర్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి తెల్లం గంగాధరరావు సూచించారు. ఆసుపత్రిలో వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, కుక్కకాట్ల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.